


శనివారం 28 జూన్ 2025 పేజీలు : 10

## ఆగస్టు మొదటి వారంలో ఫ్యాక్టరీ ప్రారంభం కావాలి



**సిద్దిపేట (ప్రజా జ్యోతి )** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని శుక్రవారం రోజు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మలనాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , దామోదర రాజనర్సింహ మంత్రులు అధికారులతో కలిసి నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయిల్ ఫెడ్, ఏజెన్సీ అధికారులతో పనుల పురోగతిపై అరా తీసి ఆగస్టు మొదటి వారం లోపల పూర్తిస్థాయిలో పనులు కంప్లీట్ కావాలని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ నర్మేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే నిర్మాణం చేయడం జరిగిందని, బిఆర్ఎస్ ఆయంలో ఫ్యాక్టరీ కి కావలసిన ల్యాండ్ మాత్రమే సెలెక్ట్ చేశారని అన్నారు. తెలంగాణలోనే నర్మట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అన్ని వసతులతో రిఫైనరీ, ప్యాకింగ్ యూనిట్, కూడా ఫ్యాక్టరీలో ఉంటాయన్నారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం పామ్ ఆయిల్ రైతుల నడ్డివిరుస్తుందని , మనదేశంలో ప్రతి ఏడాదికి లక్ష కోట్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటుందని దిగుమతి సుంకం 27 శాతం నుంచి 17 శాతం కు తగ్గడం వల్ల ఆయిల్ ఫామ్ రేటు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు రాబోయే రోజుల్లో ప్రతి 31 జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని ఫ్యాక్టరీలు నిర్మాణం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్ , జిల్లా అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులు ,ఎమ్మార్వో సరిత,కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి, రంగు అశోక్ గౌడ్ , సందబోయిన తిరుపతి మండలం కాంగ్రెస్ నాయకులు , ఆయిల్ ఫెడ్ అధికారులు, పాల్గొన్నారు

### హుస్నాబాద్‌లో మంత్రులకు అడుగడుగున

# జననీరాజనం

## 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభం

- 150 పడకల ఆసుపత్రి నిర్మాణంకు శంకుస్థాపన
- హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన
- హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ మంజూరు
- హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్న మంత్రులు






## బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో శుక్రవారం రాజీవ్ చౌక్ ,బస్టాండ్ కేంద్రంలో పొగాకు నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ర్యాలీ. ధూమపానం చేయడం వలన కలిగే అనర్థాలపై ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించినారు. పలు కిల్లి కొట్టు దుకాణం యజమానుల తో సందర్శించి పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలు పొగాకు తాగే వాళ్లకు వివరించారు సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాల నందు పొగాకు ఉత్పత్తులు వాడకుండా అవగాహన కల్పించడం జరిగింది బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమని, అతిక్రమిస్తే జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష తప్పదని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి విష్ణువర్ధన్రెడ్డి హెచ్చరించారు. బస్ స్టాండ్ పరిసర ప్రాంతంలో 18 సంవత్సరాలు పిల్లలకు పొగాకు వస్తువులు అమ్ముతుండగా పట్టుకొని షాప్ వారికి కోపట చట్టం 2003సెక్షన్ 6 బి ప్రకారము జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు ఈ ప్రదేశాల్లో, పరిసర ప్రాంతాల్లో ధూమపానం చేస్తున్న వారికిఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, ప్రచారంపై ప్రభుత్వం నిషేధం విధించింద న్నారు. 18 ఏళ్లలోపు వారికి పొగాకు వస్తువులను అమ్మరాదని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు ధూమపానం సేవించడం, ఉత్పత్తుల అమ్మకం నిషేధమని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆర్టీ సిబ్బంది వైద్య సిబ్బంది ప్రయాణికులు ఇతరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో మంత్రులకు అడుగడుగున జననీరాజనం

**50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభం**
**150 పడకల ఆసుపత్రి నిర్మాణంకు శంకుస్థాపన**
**హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన**
**హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ మంజూరు**
**హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్న మంత్రులు**

**హుస్నాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు శుక్రవారం పర్యటించారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గ చిరకాల స్వప్నం అయిన 50 సీట్లు తో కూడిన మెడికల్ పీజీ సెంటర్ ను మంత్రి దామోదర రాజనర్సింహ మంజూరు చేశారు. హుస్నాబాద్ కి పీజీ మెడికల్ సెంటర్ మంజూరు పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీజీ మెడికల్ సెంటర్ వల్ల హుస్నాబాద్ హాస్పిటల్ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తారు. అంతకుముందు హుస్నాబాద్ నియోజకవర్గం బస్వాపూర్ గ్రామానికి చేరుకున్న మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఘన స్వాగతం పలికారు. బస్వాపూర్ నుండి హుస్నాబాద్ వరకు 15 కిలోమీటర్ల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆద్యంతం జరిగిన ర్యాలీ మంత్రుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హుస్నాబాద్ వీధుల గుండా సాగిన ర్యాలీ హాస్పిటల్ వరకు జరిగింది. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన: హుస్నాబాద్ లో 82 కోట్ల రూపాయలతో 150 పడకల ప్రభుత్వం వైద్యశాలకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అనంతరం 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, ఎస్ బిఎస్ యూ, ఓపీ బ్లాక్, పోస్ట్ నెటల్ వార్డు, ఫార్మసీ, ల్యాబ్, ప్రసూతి విభాగాలకు ప్రారంభించారు. 77.20 కోట్ల రూపాయలతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచుటకు (ప్యాకేజీ -2) కు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ లు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గంలో మహిళా సంఘాలకు మంజూరైన 71.30 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు చెక్కులను అందిస్తుందని రాష్ట్ర మంత్రులు వెల్లడించారు. హుస్నాబాద్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్ చిరకాలంగా ఎదురు చూస్తున్న హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కేబినెట్ మంత్రుల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేసుకుంటున్నామని శాతవాహన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజీ తరగతులు హుస్నాబాద్ లో ఈ సంవత్సరం నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. 82 కోట్ల రూపాయలతో 150 పడకల ఆరోగ్య కేంద్రానికి, 77.20 కోట్ల రూపాయలతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుండి నాలుగు వరుసల రహదారి కి ఫేజ్ 2 కు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. తనని గెలిపించిన హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతున్నాని హుస్నాబాద్ ను అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందుంచుతానన్నారు. హుస్నాబాద్ కి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, ఇంజనీరింగ్ కాలేజీ, టూరిజ్ ప్రాజెక్ట్ లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ తెలిపారు. హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్: వైద్య



ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. తెలంగాణ గొంతు తెలంగాణ హక్కును పార్లమెంట్ లో యావత్ దేశానికి వినిపించిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు. గత 16 నెలల్లో హుస్నాబాద్ అభివృద్ధి ను చూస్తే పొన్నం ప్రభాకర్ ఏ ఒక్క శాఖ ను వదలరు నా హుస్నాబాద్ అని అభివృద్ధిని ఇక్కడికి తీసుకొస్తారని తెలిపారు. నా ప్రజల ఆరోగ్యం నా బాధ్యత నా ప్రభుత్వం బాధ్యత అని హుస్నాబాద్ కు పొన్నం ప్రభాకర్ హాస్పిటల్ తెచ్చారన్నారు. సమాజంలో మార్పు రావాలంటే విద్యా, వైద్యం, నైపుణ్యం ఉండాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో 16 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేశామని అంతర్జాతీయ స్థాయిలో మన ఆడ బిడ్డలు నర్స్ లు, డాక్టర్ లు ఉండాలని కోరుకున్నారు. ఒకప్పుడు హుస్నాబాద్ నక్సల్ ప్రాంతం, కమ్యూనిస్ట్ ప్రాంతం కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రాంతంగా మారిందని తెలిపారు. గత 50 సంవత్సరాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య పెరగలేదు కాని ఇప్పుడు అదనంగా మాత శిశు హాస్పిటల్ లో కలిపి 250 పడకలు వచ్చాయని హుస్నాబాద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తున్నాం: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం నుండి ఆర్థిక విధ్వంసం ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నామని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నామని తెలంగాణ ను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకుపోతున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని 40 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో వేసిందని పేర్కొన్నారు. నెల రోజుల్లో సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి చేత ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయిల్ ఫామ్ పంట వల్ల రైతులు ఆర్థికంగా స్థిరత్వం ఉంటుందని తెలిపారు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి గా అభివర్ణించారు. హార్టికల్చర్ పంటలు పండించాలని ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని పేర్కొన్నారు. హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. హుస్నాబాద్ అభివృద్ధికి అండగా ఉంటాం: రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి హుస్నాబాద్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొనియాడారు. 77 కోట్లతో హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఫేజ్ 2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. సుందరగిరి నుండి కొత్తపల్లి వరకు 80 కోట్లతో నాలుగు వరుసల రహదారికి వారం రోజుల్లో మంజూరు అవుతుందని దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేసి త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము తమంత అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ హేమావతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ



**ప్రజా జ్యోతి రేగోడ్:** మండల కేంద్రమైన రేగోడు లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా నేడు లబ్ధిదారులైన కళావతి ఇంటికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ సెక్రెటరీ అరుణ్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ నాగేందర్ కులకర్ణి, మన్నె విజయభాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లికార్జున్, మండల డీలర్ల అధ్యక్షుడు కుమ్మరి ప్రభాకర్, మండల నాయకులు చిదిరే కృష్ణ, రామా గౌడ్, శంకరప్ప, సతీష్ గౌడ్ దోసపల్లి లక్ష్మణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణానికి ప్రమాదంగా మారిన ప్లాస్టిక్ వాడకం

**-వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన**
**-మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి**



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 27** తూప్రాన్ మున్సిపల్ ప్రాంతంలో వివిధ దుకాణాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి హెచ్చరించారు. సమాజంలో ఆశిస్తున్న మార్పు మన నుంచే ప్రారంభం కావాలని, ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే వీది కుక్కల బెడద నుండి రక్షించుకునే విధానాన్ని, వాటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలిపారు. అనంతరం బస్టాండ్ సమీపంలో గల పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి మురికి ఏర్పడిన ప్రాంతంలో యాంటీ లార్వా స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి,,

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 27:** కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలాగే ప్రవర్తిస్తుంది అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు, శుక్రవారం నాడు గ్రామపంచాయతీ కార్మికులను పోలీస్ సిబ్బంది ముందస్తు అరెస్టు చేశారు, ఈ సందర్భంగా పేర్కొన్నట్లు గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు, పోలీసుల ముందస్తు అరెస్టును ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు,

# పాఠశాలల తనిఖీకి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి

-...టిఎస్ యుటిఎఫ్.

**కల్హే ర్. 27.జూన్. ట(ప్రజా జ్యోతి...ఊ** సంగారెడ్డి జిల్లాలో టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ లో డివిజన్ స్థాయి సమావేశం బి.యేసప్ప జిల్లా కార్యదర్శి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి జ్ఞాన మంజరి గారు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కోసం డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను వినియోగించుకోవాలని, అవసరమైన చోట కొన్ని అదనపు పోస్టులను మంజూరు చేయాలని, ప్రత్యేక యంత్రాంగం ద్వారా మాత్రమే పర్యవేక్షణ చేపట్టాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ కోసం వినియోగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించాలని, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పర్యవేక్షణకు ఎంఈఒ అకడమిక్ పోస్టును అదనంగా సృష్టించాలని, ఉన్నత పాఠశాలల పర్యవేక్షణకు రెవెన్యూ డివిజనుకు ఒక ఉప విద్యాధికారిని నియమించాలని, అన్ని జిల్లాలకు రెగ్యులర్ డిఈఒ లను నియమించాలని. ఉపాధ్యాయులను తనిఖీ అధికారులుగా నియమిస్తే క్యాడర్ సమస్యలు, సీనియారిటీ మండల రిసోర్స్ పర్సన్స్ గా ఉపాధ్యాయులను నియమించినప్పుడు వచ్చిన ప్రతికూల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మరొకసారి అటువంటి విఫల ప్రయోగాన్ని ఉపసంహరించుకోవాలని పారు కోరారు. జిల్లా అధ్యక్షులు అశోక్ మరియు ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన



విధంగా ఉద్యోగుల పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని, పెండింగ్ లను ప్రకటించాలని జిపి, ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శిలు యేసప్ప, మడపత్తి నరేష్, హరి సింగ్, డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏసుదాస్ శ్రీరామ్ నాయక్, పెంటమ్మ ,పూత లాబాయి శశికళ , సుమిత్ర, జ్యోతిర్లింగం రాములు, అంజయ్య, హనుమాన్లు, విట్టల్, నర్సింలు, దేవి సింగ్, దేవదానం, అప్పారావు,శ్యామ్ రావు,సర్దార్, యాదయ్య,రాజ్ కుమార్, శివనాయక్, రామ్దాస్ రాములు, గోవింద్, మారుతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం

అతిక్రమిస్తే రెండేళ్ల జైలు కే

జిల్లా పొగాకు నియంత్రణసూపెర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి

**కల్హే ర్. 27.జూన్. ట ప్రజా జ్యోతి...ఊ...** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో శుక్రవారం రాజీవ్ చౌక్ ,బస్టాండ్ కేంద్రంలో పొగాకు నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ర్యాలీ. ధూమపానం చేయడం వలన కలిగే అనర్థాలపై ప్రయాణికులతో ప్రతిజ్ఞ చేయించినారు. పలు కిల్లి కొట్టు దుకాణం యజమానుల తో సందర్శించి పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలు పొగాకు తాగే వాళ్లకు వివరించారు సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాల నందు పొగాకు ఉత్పత్తులు వాడకుండా అవగాహన కల్పించడం జరిగింది బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధమని, అతిక్రమిస్తే జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష తప్పదని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి విష్ణువర్ధన్రెడ్డి హెచ్చరించారు. బస్ స్టాండ్ పరిసర ప్రాంతంలో 18 సంవత్సరాలు పిల్లలకు పొగాకు వస్తువులు అమ్ముతుండగా పట్టుకొని షాప్ వారికి కోపట చట్టం 2003సెక్షన్ 6 బి ప్రకారము జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు ఈ ప్రదేశాల్లో, పరిసర ప్రాంతాల్లో ధూమపానం చేస్తున్న వారికిఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్




రెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, ప్రచారంపై ప్రభుత్వం నిషేధం విధించింద న్నారు. 18 ఏళ్లలోపు వారికి పొగాకు వస్తువులను అమ్మరాదని సూచించారు. విద్యాలయాల వద్ద 100 మీటర్ల వరకు ధూమపానం సేవించడం, ఉత్పత్తుల అమ్మకం నిషేధమని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆర్టీ సిబ్బంది వైద్య సిబ్బంది ప్రయాణికులు ఇతరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**అల్లాదుర్గం జూన్ 17 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా శుక్రవారం మండలంలోని ముస్లాపూర్ చిల్వర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎంపీడీవో చంద్రశేఖర్ ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం సీతానగర్ గ్రామంలో నర్సరీలో మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లింగప్ప ఏపీవో సుధాకర్ పంచాయతీ కార్యదర్శి నాగరాజ్, అనిత తదితరులు ఉన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ ఇళ్ల పురోగతి. సీజనల్ వ్యాధులు పారిశుద్ధ్య పనులపై సమీక్ష సమావేశం..

ఎంపీడీవో రమేష్ బాబు..



**కల్హే ర్ 27.జూన్. ట(ప్రజా జ్యోతి.ఊ.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో ఈ జి ఎస్. పారామితులకు సంబంధించి వారపు సమీక్ష సమావేశం నిర్వహించారు కార్మిక సమీకరణ నర్సరీ నిర్వహణ, గుంతలు తోటల పెంపకం మరియు ఇంద్రమ్మ ఇండ్లు పురోగతిని గుర్తించండి, తాగునీరు, పారిశుధ్య సమస్యల గురించి చర్చించారు మరియు పంచాయతీ కార్యదర్శి, టీ. ఏ., ఈసీ/ఏపీవో. మరియు ఎంపీడీఓ. రమేష్ బాబు. నిజాంపేట, మరియు ఎంపీడీఓ కల్హార్ల నిజాంపేట సిబ్బంది అధికారులు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## భవసర్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతాం

-అందోల్-జోగిపేట భవసర్ క్షత్రియ సమాజ్ అధ్యక్షులు మహేష్కర్ సుమన్



**అందోలు, జూన్ 27, (ప్రజా జ్యోతి):** భవసర్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో త్వరలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతాం అని అందోల్-జోగిపేట భవసర్ క్షత్రియ సమాజ్ అధ్యక్షులు మహేష్కర్ సుమన్ అన్నారు. ఆందోల్-జోగిపేట్ మున్సిపాలిటీలో గల భవసర్ క్షత్రియ సమాజ్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్లు భవసర్ క్షత్రియ సమాజ్ అధ్యక్షులు మహేష్కర్ సుమన్ తెలిపారు. భవిష్యత్తులో భవసర్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలో పాల్గొంటామన్నారు. సమావేశంలో భవసర్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో త్వరలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జోగిపేట పట్టణానికి చుట్టుపక్కన ఉన్న డాకుర్, అల్లాదుర్గం, పాల్గొంటూనే తమ సమాజ అభివృద్ధికి పోరాడతాం అన్నారు. భవసర్ సమాజ్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల్లో,సమావేశాల్లో మహిళా మండలి సభ్యులను కూడా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో పటాలే శ్రీనివాసరావు, పటాలే సుభాష్, పతంగి రమేష్, పతంగి అశోక్, పటాలే వెంకటేష్, తాన్లే శ్రీనివాసరావు, ప్రభు శంకర్లతో పాటు పలువురు సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వ్యసనం కుటుంబ సంబంధాలను నాశనం

మత్తువద్దు భవిష్యత్తు ముద్దు




**జహీరాబాద్, జూన్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మత్తు వద్దు భవిష్యత్తు ముద్దు" అనే నినాదం పట్టణంలో డ్రగ్స్ మహమ్మారి యువతను, విద్యార్థులను, సామాజిక వర్గాలన్నింటినీ తన కోరల్లోకి లాక్కుంటోంది. ఈ విపత్కర పరిస్థితి దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ సమస్యను పాజిటివ్, నెగిటివ్ కోణాల్లో లోతుగా విశ్లేషిస్తూ, దానికి పరిష్కార డ్రగ్స్ యువతను శారీరకంగా, మానసికంగా చిన్నాభిన్నం చేస్తాయి. ఆరోగ్యం క్షీణించి, తీవ్రమైన వ్యాధుల బారిన పడతారు. మానసిక స్థిరత్వం కోల్పోయి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలతో సతమతమవు తారు. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కోల్పోయి, ఆత్మహత్య ప్రయత్నాలు చేసే స్థాయికి వెళ్ళ వచ్చు.అదేవిధుగా సంబంధాల బీటలు డ్రగ్స్ వ్యసనం కుటుంబ సంబంధాలను నాశనం చేస్తుంది. తల్లిదండ్రులు, తోబుట్ట వులు, స్నేహితులతో సంబంధాలు దెబ్బతిం టాయి. అబద్ధాలు, దొంగతనాలు, నేరాలకు పాల్పడటం వల్ల విశ్వాసం పూర్తిగా కోల్పోతారు. అంతే కాకుండా డ్రగ్స్ బారిన పడిన యువత చదువుపై దృష్టి పెట్టలేరు. పరీక్షల్లో వైఫల్యాలు, కళాశాలల నుండి బహిష్కరణలు వంటివి జరుగుతాయి. ఉద్యోగాలు కోల్పోవడం లేదా ఉద్యోగాలు పొందలేకపోవడం వల్ల వారి కెరీర్ నాశన మవుతుందని, తల్లిదండ్రులు, గురువుల మాట పెడచెవిన చెప్పే మంచి మాటలను, సూచన లను పెడచెవిన పెడుతున్నారు. వారి అనుభవం, మార్గదర్శకత్వాన్ని పట్టించుకో కుండా, తప్పుడు స్నేహాలు, తాత్కాలిక సంతోషాల కోసం ప్రాకులాడుతున్నారు. ఇది వారి భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. విద్యాసంస్థల చొరవ అవగాహనతో కూడిన విద్య పాఠశాలలు, కళాశాలలు కేవలం అకడమిక్ విద్యకే పరిమితం కాకుండా, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి. జీవిత నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యం పై తరగతులు నిర్వ హించాలి. ఒత్తిడిని ఎదుర్కొనే పద్ధతులు, సానుకూల దృక్పథంతో జీవితాన్ని ఎలా చూడాలో నేర్పించాలి. డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కోవడానికి సమా జంలోని ప్రతి ఒక్కరూ కుటుంబాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం, పోలీసులు, మీడియా, మరియు ముఖ్యంగా యువత ఒకటిగా నిలబడాలి ఇది కేవలం చట్టపరమైన సమస్య కాదు, సామాజిక, మానసిక, నైతిక సమస్య. ఐక్యతతో, నిబద్ధతతో పోరాడితేనే ఈ మహమ్మారిని అంతం చేయగలం మన యువత శక్తిని సరైన దిశలో మళ్ళించి, వారి బంగారు భవిష్యత్తును నిర్మించగలిగితేనే దేశం పురోగమిస్తుంది. రండి, "మత్తు వద్దు భవిష్యత్తు ముద్దు" అనే నినాదాన్ని నిజం చేద్దాం, బలమైన, ఆరో గ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని ప్రతి ఒక్కరూ కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సబ్ కోర్ట్ జడ్జ్ కవిత దేవి, అదే విధంగా జ్యుడిషియల్ కోర్ట్ జడ్జ్ ఖలీల్ మరియు జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శేషు, జహీరాబాద్ పట్టణ, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు శివలింగం, హనుమంతు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్, మరియు ఆయా స్టేషన్లకు సంబంధించిన ఎస్సైలు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్సు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఇన్చార్జి రాజిరెడ్డి లక్ష్యం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్**



**కొల్చారం జూన్ 27 : (ప్రజాజ్యోతి )** నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కొల్చారం మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఇది సువర్ణ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా మెగా జాబ్ మేళా సెగ్మెంట్ లోని అన్ని మండలాల యువతీ యువకులకు మెగా జాబ్ మేల ద్వారా ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నటువంటి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి సహృదయానికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గత ఎన్నికల్లో ఓటమి ఎరిగిన నా ప్రజల శ్రేయస్సు ముఖ్యమని ఓటమెరిగిన నుండి నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం పట్ల యువత పట్ల చిత్త శుద్ధితో పనిచేస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఒక గొప్ప ఆలోచనతో ముందుకు వస్తున్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కలల స్వప్నమే ఈ మెగా జాబ్ మేళా ఇట్టి అవకాశాన్ని కొల్చారం మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని ప్రతి నిరుద్యోగి భవిష్యత్తులో మరింత ముందుకు ఎదగాలని మంచి ఆలోచనలతో చేసినటువంటి కార్యక్రమాన్ని అందరు కూడా స్వాగతించాలని అధిక సంఖ్యలో మండలం నుండి నిరుద్యోగ యువతీ యువకులు 29 జూన్ ఆదివారం నాడు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాయి కృష్ణ గార్డెన్ నర్సాపూర్ లో జరగబోయే మెగా జాబ్ మేళలో సుమారుగా 600 కంపెనీలతో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళలో 1000 ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకున్న సంకల్పాన్ని విజయవంతం చేసి నర్సాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ నిరుద్యోగ యువతీ, యువకులు తలెత్తుకొని తిరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తమ తమ గ్రామాల నుండి యువతీ యువకులు నర్సాపూర్ జరిగే మెగా జాబ్ మేళాలో పాల్గొనే విధంగా చేయాల్సిందిగా ఇట్టి సువర్ణ అవకాశాన్ని చేజారకుండా కొల్చారం మండలంలోని నిరుద్యోగులు అందరు సద్వినియం చేసుకోవాల్సిందిగ నిరుద్యోగ యువతి, యువకులను కోరారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-మెదక్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజహర్**



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని మెదక్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మజహర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది సమయానికి ఎరువులు అందుబాటులో ఉంచడం పంటలు వేసే సమయంలో రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయడం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడం అనేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. ఇప్పటివరకు రైతుల కోసం,1,04 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదన్నారు.సన్నాలకు బోనస్ 43 వేల కోట్ల ఖర్చు చేసిందని తెలిపారు. అలాగే ఉచిత విద్యుత్ కోసం 16 వేల కోట్లు వెచ్చించిందని రైతుల పంట రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు కేటాయించి 25 లక్షల రైతులు కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. రైతు భరోసా కు 9 వేల కోట్ల కేటాయించడంతోపాటు పంట పండించే ప్రతి ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున అకౌంట్లో జమ చేయడం జరిగిందని అలాగే పంట నష్టం పరిహారానికి 260 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు.

# ధర్మ సంరక్షణ కోసమే వేద విద్య

మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి

త్వరలో మరో నాలుగు పాఠశాలలు



**జహీరాబాద్, జూన్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝురాసంగం సనాతన ధర్మ సంరక్షణ కోసమే వేద విద్యాలయాలను కొనసాగిస్తున్నామని, తల్లిదండ్రులు వారి పిల్లలకు వైదిక, దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖా మణి అవధూత గిరి మహారాజ్, మహంత్ డాక్టర్. సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. శుక్రవారం ఆశ్రమ వైదిక పాఠశాలలో 2025 సంవత్సరానికి మొదటి విడతగా 35 ఎంపికైన విద్యార్థులకు లింగ దీక్ష, చేసి విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. అన్ని వర్గాల వారికి వేద విద్యను అందిస్తున్నామన్నారు. పిల్లలకు వైదిక హిందూ సాంప్రదాయాలు, ధర్మాలను నేర్పించడం ద్వారానే భవిష్యత్ తరాలకు సనాతన ధర్మాన్ని అందించగలం" అని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం అక్షర జ్ఞానం మాత్రమే కాకుండా, ధార్మిక విలువలను, సంస్కృతిని పరిరక్షించే ఒక బృహత్తర యజ్ఞమని సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వివరించారు. త్వరలో నారాయణఖేడ్, బుదేరా, హైదరాబాద్ తదితర ప్రాంతాలలో వైదిక పాఠశాలలను ప్రారంభించి, వేద విద్యను మరింత మంది చిన్నారులకు వేద జ్ఞానం అందించే ప్రణాళికలున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందిని శ్రీ గిరి మాత, తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర కర్ణాటక కు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడంతో ఆశ్రమ పరిసరాలు సందడిగా మారాయి.

# ఆవుల రాజిరెడ్డిని విమర్శించే స్థాయి మండల నాయకులది కాదు

తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది బిఆర్ఎస్.
గత పది సంవత్సరాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ అని బిఆర్ఎస్.
కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆరోపణలు.
సునీత రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు.



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 27** నిస్వార్థ ప్రజా సేవకుడు ఆవుల రాజిరెడ్డిని పదవి లేకుండా గత ఐదు ఆరు సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తూ గ్రామాల్లో దేవాలయకులకు శుభాలకు అశుభాలకు సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని నిస్వార్థ సేవ చేస్తుంటే వారిని విమర్శించే నైతిక హక్కు కౌడిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులకు లేదని స్థాయిని మించి ఎవరు మాట్లాడారు గుర్తు ఎరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు ఆరోపించారు. శుక్రవారం మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ఒక వ్యక్తిని విమర్శించే ముందు తమ స్థాయిని గుర్తుపెట్టుకోవాలని బిఆర్ఎస్ నాయకులను ఎద్దేవా చేశారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలలో ధనిక రాష్ట్రాన్ని ఈరోజు బీద రాష్ట్రంగా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అన్నారు. ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ నియోజకవర్గానికి ఆపద్బాంధవుడుల అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని నెంబర్ వన్ స్థానానికి తెచ్చిన గొప్ప నాయకుడని అలాంటి మహోన్నతమైన వ్యక్తిని విమర్శించడం సరికాదన్నారు. చెల్లని రూపాయి అని సునీత రెడ్డిని విమర్శించిన బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఎలా కట్టబెట్టిందని దుయ్యబట్టారు. సునీత రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుంచుకోవాలన్నారు. సమావేశాలలో మైకులు లాక్కోవడం కత్తెరలు గుంజుకోవడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలవదని అది కేవలం బిఆర్ఎస్ నాయకులకు అలవాటైందని ఎద్దేవా చేశారు. గడిచిన 10 ఎండ్లలో ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇయ్యని బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు .స్వయంగా సర్పంచులు నష్టపోయామని పలుమార్లు నిరసనకు దిగినప్పటికీ నేడు వాళ్ళ మనస్సాక్షిని చంపుకొని ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే ఇందిర ఇండ్లు మంజూరయ్యాయని. వాటికి మొదటి దశ బిల్లు విడుదలైందన్నారు. ప్రస్తుతం 3500 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు 9 రోజులలో 9,000 కోట్ల రైతు భరోసా ను వేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది అన్నారు. అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసునని పబ్లిక్ సిటీ చేసుకోవడం బిఆర్ఎస్ పార్టీ నైజం అని అన్నారు. నిస్వార్థ నాయకుడు మదన్ రెడ్డి కాదని చెల్లని రూపాయికి టికెట్ ఇచ్చి కెసిఆర్ ను నమ్మిన మదన్ రెడ్డిని విస్మరించారని అన్నారు. కెసిఆర్ అప్పట్లో మంత్రి పదవి ఇచ్చి ఉంటే నేడు వారి పరిస్థితి ఏంటి అని బిఆర్ఎస్ పార్టీ పెట్టకపోతే హరీష్ రావు పొజిషన్ ఏ విధంగా ఉండేదని అన్నారు. నాడు సామాన్య కార్యకర్తలుగా ఉన్న వారు నేడు కోట్లకు పరిగెత్తారని తెలంగాణ రాష్ట్ర పేరుతో సర్వం దోపిడీ చేశారని ధ్వజమెత్తారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్పంచ్ ,ఎంపీటీసీ, జెడ్పిటి స్థానాలు క్వీన్ స్లీప్ చేస్తామని అన్నారు. మండల నాయకులు స్థాయిని మించి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో మట్టి మాఫియా, భూమాఫియా ఇలా ఎన్నో అక్రమ సంపాదనలు సంపాదించి తెల్ల బట్టలు ధరించి నేడు నీతులు చెప్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఫోన్ ట్యాపింగ్ చేసే నీచమైన అలవాటు ఉందన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఓడిన నైతికంగా మేమే గెలిచామని అన్నారు బిజెపితో కుమ్మక్కై అడ్డదారిలో గద్దెనెక్కారన్నారు. బీసీ బంధు దళిత బంధు అని బిఆర్ఎస్ నాయకులకు కట్టబెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని రాబందుల్లాగా దోచుకుతిని నేడు నీతులు మాట్లాడతారా. టిఆర్ఎస్ నాయకుల్లారా స్థాయిని మించి మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ పాషా, మండల జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి,మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు కోర్ర శ్రీనివాస్ నాయక్ ,సీనియర్ నాయకులు అనుమవోల్ల రాములు,సత్యగౌడ్ బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,వీర గౌడ్,చార్ల శ్రీనివాస్ గౌడ్,రాజు,బాల గౌడ్,పామ్ శేఖర్,సారా లక్ష్మీనారాయణ గౌడ్, పద్మ బలరాజ్, దేవులపల్లి గ్రామ అధ్యక్షుడు కొడపాక లక్ష్మణ్ ,ఉపాధ్యక్షులు క్యాడం శ్రీనివాస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు, సలాఉద్దీన్, పర్వతాలు, శంకర్ నాయక్, సత్యనారాయణ ,పోచయ్య, తదితరులు పాల్గొన్నారులరి

# దరఖాస్తుల పరిశీలన...

అదనపు కలెక్టర్ నగేష్

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** శుక్రవారం అదనపు కలెక్టర్ నగేష్ స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి రెవెన్యూ సదస్సులలో అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదస్సులో వచ్చిన భూ సమస్యల అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఆగస్టు 14 నాటికి రైతుల సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తాసిల్దార్ శ్రీనివాస్,నయబ్ తాసిల్దార్ మహేష్,ఆర్ఐ ఫైజల్,రెవెన్యూ



సిబ్బంది ఉన్నారు.

## ఎస్పీని సన్మానించిన పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ



**మెదక్, జూన్ 27** (ప్రజాజ్యోతి ) మెదక్ జిల్లాకు నూతనంగా వచ్చిన సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రావుని శుక్రవారం పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ కలిసి ఘనంగా సన్మానించారు. ఎస్ పి శ్రీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మా నాన్న కూడా ఉపాధ్యాయుడు అని నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం మన జిల్లాలో మెరుగైన ఫలితాలు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన ఈగిల్ ప్రోగ్రాం కు ఉపాధ్యాయుల సహకారం ఉండాలని తెలిపారు. జిల్లా శాఖ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ ప్రధాన కార్యదర్శి శ్రీసామ్య నాయక్, సీనియర్ నాయకులు శ్రీ మ్యాడం వీరేందర్, సంగమేశ్వర్, కొంగటి శ్రీనివాస్ వెల్దుర్తి మండల అధ్యక్షులు శ్రీనివాస్ ,మెదక్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిరిగ చంద్రశేఖర్,ఇమ్మడి సంతోష్ కుమార్ , మెదక్ పట్టణ కార్యదర్శి గంగారాం పాపన్నపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పంతులు రాజు, సురేష్ శంకరంపేట అధ్యక్షులు హరిబాబు గారు పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షల ఎల్వోసీ చెక్కును అందించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్



**కల్హేర్.27.జూన్. ప్రజా జ్యోతి ఊ . సంగారెడ్డి జిల్లాలోని** కల్హేర్ మండలం మాసన్ పల్లి గ్రామానికి చెందిన పొన్నం యాదగిరికి ఆస్పత్రి వైద్య ఖర్చుల అవసరం నిమిత్తం మంజూరైన రూ. 2.50 లక్షల సీఎంర్ఫ ఎల్వోసీ పత్రాన్ని శుక్రవారం జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ నివాసంలో అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ.. పేదల కార్పొరేట్ వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి ఆపద కాలంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి. ప్రభుత్వం పేద బలహీన. బడుగు వర్గాల కోసం ముందుండి కృషి చేస్తున్నాను ముఖ్యమంత్రి సహాయ నిధి అలాగే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భవ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎల్లవేళలా ప్రభుత్వ దవాఖానాల్లో మంచి నాణ్యమైన చికిత్సల అందించడానికి ముందువరుసలో ఉన్నాయని ఇటువంటి రైతులను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎల్ఓసి చెక్కు స్థానిక కాంగ్రెస్ నాయకులైన మాజీ సర్పంచ్ గోపాల్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్దం.ఉజ్వల్ రెడ్డి**

**జహీరాబాద్, జూన్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంఘం మండలంలోని దేవరం పల్లి, చీలపల్లీ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను, మరియు దేవరం పల్లీ గ్రామంలో డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోర్ ని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఝరాసంఘం మండల అధ్యక్షుడు హన్మంతరావు పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని,రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ పెట్టుబడి సహాయం రైతు భరోసా కింద రూ.12000 ఎకరా నికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీబస్సులలో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200




యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, మాజీ కేతకి దేవాలయం చైర్మన్ మల్లన్న పాటిల్,మాజీ యూత్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్, మాజీ యం.పి.టి.సి హాఫీజ్, మాజీ సర్పంచ్ నవాజ్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, శామ్ రావు పాటిల్, అశ్విన్ పాటిల్, సంగమేశ్, శ్రీకాంత్ రెడ్డి, రంగా అరుణ్ కుమార్, అక్బర్, నథానెయల్, మల్లీకార్జున్, నర్సింహా యాదవ్, ఇమామ్ పటేల్, ఝరా సంఘం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల నుండి నక్ష బాటను కాపాడిన రెవిన్యూ అధికారులు

**ంప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన కొంతన్ పల్లి గ్రామస్తులు**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 27:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో సమస్యాత్మకంగా ఉన్న నక్షబాట సమస్యను పరిష్కరించడం పట్ల ప్రజా ప్రతినిధులతో పాటు,గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,కొంతన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కరీంకుంట నక్ష బాట దారి నుండి ఏళ్ల తరబడి రైతులు స్థానికులు మత్స్యకారులు వెళుతుండేవారు.ఈ నక్షబాట దారిని కొందరు అక్రమార్కులు కబ్జా చేసి అందరికీ అన్యాయం చేయడం జరిగింది.దీంతో చాలాకాలంగా కొంతాన్పల్లి గ్రామస్తులకు సమస్యగా మారింది.ఈ సమస్యపై చాలాకాలంగా కబ్జాదారులపై కూడా ఫిర్యాదు చేయడం జరిగింది.. రెండు కిలోమీటర్ల మేరకు కబ్జాదారులు అక్రమంగా నక్షబాట ను ఆక్రమించుకొని స్థానికులకు పూర్తిగా అన్యాయం చేశారు. ఇదిలా ఉండగా ఈ సమస్యపై మాజీ ప్రజా ప్రతినిధులు మత్స్యకారులు రైతులు స్థానికులు రెవిన్యూ సదస్సులో అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ సమస్యపై సానుకూలంగా



స్పందించిన రెవెన్యూ అధికారులు పూర్తి విచారణ జరిపి అందరికీ న్యాయం చేయడం జరిగింది.దీనిపై అందరూ హర్షంవ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గైనిభైటి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల ఇందిరా శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ ఆకుల సంధ్య శివకుమార్, దేవలింగం,ఉప్పరి సంతోష్,కుమ్మరి నవీన్,ఆనంద్ కుమార్,గ్రామస్తులు రైతులు మత్స్యకారులు పాల్గొన్నారు

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గేద మృతి

**మనోహరాబాద్, జూన్ 27 ( ప్రజా జ్యోతి)** నీరు తాగడానికి వెళ్ళినా పాడి గేదె విద్యుత్ షాక్ కు గురయి ప్రాణాలు కోల్పోవడంతో రైతు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. శుక్రవారం, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల గ్రామానికి నీటి సరఫరా చేసే బోర్ వద్ద నిర్లక్ష్యంగా విద్యుత్ సరఫరా ఇచ్చి పట్టింపు లేకుండా మూగ జీవుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని



ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.గ్రామానికి చెందిన మూల మహేష్ కి చెందిన పాడి గేదె ఇంకో నెల వ్యవధిలో ప్రసవం కానుంది.కాగా శుక్రవారం నాడు మేతకు వెళ్లిన పాడి గేదె విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది..రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ నెల రోజుల క్రితంమే లక్ష 20 వేలు ఖర్చు చేసి కొనుగోలు చేశాను అని కన్నీటి పర్యావంతంగా గోస చెప్పుకున్నాడు. ఈ విషయంపై ఏఈ నీ వివరణ కోరగా బాధితులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

## అవగాహన కల్పించాలని సూచించారు.



పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఓపెన్ ప్లాట్లు, జనావాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్‌బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని పిచికారి మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుడా ఫాగింగ్ చేయించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారిగా నివేదికలు తెప్పించుకుని నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. ప్రతీ ఇంటిని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సందర్శించాలని, ఇంటి లోపల, పరిసరాల్లో నిల్వ నీరు చెత్తాచెదారం లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగీ, మలేరియా వంటి ప్రమాదకరమైన విష జ్వరాల వల్ల అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకీర్ అలీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు....

## పిల్లుట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆవుల రాజిరెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 27:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టి పి సి సి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగింది.పిలుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో ఆవుల రాజిరెడ్డికి ఘన స్వాగతం పలకడం జరిగింది.అదే గ్రామానికి చెందిన మొన్నే గారి ,జోగు అంజమ్మ,డప్పు రేణుక,దాసరి కృష్ణవేణి,దాసరి శివమ్మ ఇందిరమ్మ ఇండ్లకు రాజిరెడ్డి తదితరులు భూమి పూజ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, నియోజకవర్గం పార్టీ మహిళా అధ్యక్షురాలు కమలా పూల్ సింగ్,పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,వారాల గణేష్,షేక్ అలీ దానబోయిన కృష్ణ, సతీష్,అరుణ్,పిల్లి మధు,డాక్టర్ సంద్ర సుదర్శన్,బండారి నాగేష్,దినేష్ రెడ్డి,బాసంపల్లి నర్సింలు బుర్ర వినయ్,పిల్లి దశరథ,ముప్పిడి వీరేష్,బాల నరసయ్య,గుర్రాల భూపాల్ హనుమంతు,గొల్ల రవి పిల్లి సుధాకర్,కర్రే భాను,మస్కూరి కన్నయ్య ,దాసరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారేది



**అల్లాదుర్గం జూన్ 27 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం నాలుగు మండలాలకు కేంద్రంగా సబ్ డివిజన్ గా కొనసాగుతున్న అల్లాదుర్గంలో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారి కి సూచిక బోర్డు లు లేక కార్యాలయాలకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సబ్ డివిజన్ పరిధిలోని టేక్మాల్, పెద్ద శంకరంపేట్ , రేగోడు మండలాలకు చెందిన నాయకులు, ప్రజలు,వివిధ కార్యాలయాలకు పనుల నిమిత్తం వస్తుంటారు. కార్యాలయాల సూచిక బోర్డు లేకపోవడంతో దారేది అంటూ వచ్చిపోయేవారు అడుగుతున్న వైనం ఇది. అల్లాదుర్గం తాసిల్దార్ కార్యాలయం, పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, అంగన్వాడి కార్యాలయం, పశు వైద్య కార్యాలయాలు ఒకే చోట ఉన్నాయి. ఈ కార్యాలయాలకు అవసర నిమిత్తం వచ్చే ప్రజలకు దారి తెలియక ఇబ్బందులకు గురవుతున్న వారు కొందరైతే, వారి వారి వాహనాలపై వచ్చేవారికి ఇరకాటంగా రోడ్డు ఉండటం తో చాలా ఇబ్బందులు పడుతున్న ట్లు వారు వాపోయారు. ఒక కారు మండలాల ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారే సరిగ్గా లేకపోతే ప్రజా పాలన ఎలా కొనసాగుతుంది అంటూ ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజాపాలకుల అలసత్వం తెలీదు కానీ వచ్చి పోయే దారి సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నట్లు వారు వెల్లడించారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజా పాలకులు, నాయకులు స్పందించి ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేయాలని కోరుతున్నారు. అలాగే కార్యాలయాల చుట్టూ పిచ్చి మొక్కలు ఉండడంతో విష కీటకాలు ఉండే ఆస్కారం ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సబ్ డివిజన్ కార్యాలయాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వివిధ మండలాల ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు

– డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి



**జగదేవపూర్: జూన్ 27(ప్రజాజ్యోతి)** ప్రజా పాలనలో నిరుపేదలందరికీ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జిల్లా డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పీర్లపల్లి, మందాపూర్, దౌలాపూర్, పలుగుగడ్డ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి పేదలకు ఎక్కడ ఇల్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా అందించి రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఇండ్ల నిర్మాణం చేసుకునే ప్రతి పేదోడికి ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని తెలిపారు. ఎక్కడైనా ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోకపోతే అర్హులైన నిరుపేదలకు వాటిని బదిలీ చేసి నిర్మించుకునేలా చేస్తామన్నారు. ప్రతిపక్ష హోదా ఉన్న మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను కలవకపోవడం వారి బాధలను సమస్యలను తెలుసుకోకపోవడం విచారకరమన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలను తీర్చే కాంగ్రెస్ నాయకులను సర్పంచులుగా ఎంపీటీసీలుగా గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీ ఓ ఖాజా మొయినుద్దీన్, ఏవో వసంతరావు, హౌసింగ్ ఏఈ విశాఖ, మాజీ ఎంపిటిసి మహేందర్ రెడ్డి, కరుణాకర్, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, అజీజ్, రాము, గాల్ రెడ్డి, చిరంజీవి, నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత డ్రైవింగ్ స్కూల్ ప్రారంభం




**సిద్దిపేట (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ఉచిత డ్రైవింగ్ స్కూల్ లో ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు ఈ మేరకు సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో కల్వకుంట్ల వంశీధర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ స్కూల్ ను కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ ఇట్టి ఉచిత డ్రైవింగ్ స్కూల్ శిక్షణలను చిన్నకోడూరు మండలం, నంగునూరు మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు శిక్షణ కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బ్లూ బాక్స్ వెంకట్, పప్పు రాజిరెడ్డి, దుబ్బుడు రాజిరెడ్డి, ప్రభాకర్ గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## బతుకమ్మ తండాలో ఫ్రైడే డ్రై డే



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 27** మండల పరిధి బతుకమ్మ తండాలో శుక్రవారం వర్షాకాలం సీజన్ ప్రారంభం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శి అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎం ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు పరిసరాల పరిశుభ్రత నిలువ నీరు ఉండకుండా పాత ట్యాంకులు నీటి కుండీలు పాత టైర్లు నీరు నిలవకుండా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ వైద్య సిబ్బంది శ్రీధర్ ఏఎన్ఎం చెన్నమ్మ అంగన్వాడి టీచర్ ఆయా తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదల కోసమే భూమి పూజ

ఇళ్ల నిర్మాణమే లక్ష్యం

మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్



**కౌల్చారం జూన్ 27: (ప్రజాజ్యోతి)** మండలం వరిగుంతం మరియు రంగంపేట గ్రామాలలో కౌల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో భూమి పూజ చే శారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఆది నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల నర్సింలు, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ ,నాయకులు పహాడ్, సుధాకర్,వెంకట్ గౌడ్, రంగంపేట పిఎసిఎస్ డైరెక్టర్లు దుర్గేష్ గౌడ్, రమేష్ ,వసంతాండ మాజీ సర్పంచ్ పాండు, వార్డ్ మెంబర్లు జయరాజ్ గౌడ్, సతీష్ గౌడ్, చిలుక ప్రభాకర్, బుచ్చయ్య ,ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న మున్సిపల్ మేనేజర్ కి వీడ్కోలు



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 27** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా గత మూడు సంవత్సరాలుగా రఘువరన్ విధులు నిర్వహించి బదిలీపై వెళు తుండడంతో, మున్సిపల్ సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో మేనేజర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం మేనేజర్ రఘువరన్ మాట్లాడుతూ ఇంతకాలం తనతో పని చేసిన సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.